# అధికారులు వరదల సమీక్ష సమావేశం తక్షణమే ఏర్పాటు చేయాలి

### - సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పులి సంతోష్ కుమార్

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,08:**
వి.ఆర్.పురం: రానున్న రెండు నెలల్లో పోలవరం ముంపు మండలాల్లో వరదలు వచ్చే పరిస్థితి ఉన్నదని, వరదల వలన అనేక గ్రామాలు ముంపుకు గురవుతాయని, ప్రజలు తీవ్ర సమస్యల్ని ఎదుర్కోవాల్సి వస్తుందని...,తక్షణమే అధికారులు వరదల సమీక్ష సమావేశాలు ఏర్పాటు చేసి వరద బాధితులకు మనోధైర్యాన్ని కల్పించాలని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు పులి సంతోష్ కుమార్ ప్రభుత్వాన్ని, అధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నాడు ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేస్తూ ప్రతి ఏటా వరదలు రావడం ముంపు మండలాల ప్రజలను తీవ్ర ఇబ్బందులు గురిచేయడం అదేవిధంగా ముందుగా పంటలు వేయలేక, వరదల తర్వాత పంటలు వేసి సరైన దిగుబడి రాక రైతులు, రవాణా మార్గం లేక విద్యుత్ లేక తాగడానికి మంచినీళ్లు లేక ప్రజలు తీవ్ర కష్టాలు ఎదుర్కోవాల్సి వస్తుందని, దీనికి తోడు విద్యార్థులు చదువులకు దూరం అవుతున్నారని ఆయన మాట్లాడుతూ గుర్తు చేశారు. అదేవిధంగా గత నాలుగు సంవత్సరాలుగా వరదలు వస్తే ప్రజల అవసరాలు తీర్చే కొన్ని రోడ్డు మార్గాలు వేయాలని చెప్పినప్పటికీ నేటికీ కొన్ని పూర్తి చేయలేదని ముఖ్యంగా విఆర్. పురం మండలం రేకపల్లి నుంచి పెద్దమటపల్లి మీదుగా కుందులూరు,తులసిపాక వరకు గతంలో ఉన్న రోడ్డు ను నిర్మించాలని పదేపదే చెప్పిన వరదలు వచ్చాక వేద్దామని నాలుగు సంవత్సరాల నుంచి అధికారులు చెప్పడం వరదలు తగ్గాక పట్టించుకోకపోవడం జరుగుతుందని ఇప్పటికైనా ఆ రోడ్డు మార్గం పూర్తి చేసి వరద బాధితులకు వైద్యం మరియు ఇతర అవసరాల కోసం ఇబ్బంది లేకుండా చూడాలని కోరారు. వరదలు రావడం వలన ముంపుకు గురైన గ్రామాలతో పాటు ముంపుకు గురవ్వని గ్రామాల ప్రజలు ముఖ్యంగా కుందులూరు పంచాయతీ నుంచి వి ఆర్ పురం మండల కేంద్రం రేకపల్లి వరకు ప్రజలు మరియు పునరావాసము ఏర్పాటు చేసుకున్న వరద బాధితులు కారు చీకట్లో పాములు, తేళ్లు మొదలైన విష పురుగులు ఎక్కడ కరుస్తాయో అని ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని బిక్కు బిక్కుమనుకుంటూ జీవించాల్సి వస్తుందని చింతూరు నుంచి కన్నులూరు కుందులూరు మీదుగా పెద్దమటపల్లి రేకపల్లి వరకు విద్యుత్తు లైన్ ఏర్పాటు చేయాలని ప్రజలు వరద బాధితులు మండల కేంద్రంలో అధికారులు సుమారు 5 మరియు 6 వేల మందికి చీకటి బాధలు పోతాయని అనేక సమీక్ష సమావేశాల్లో గుర్తు చేసినప్పటికీ నేటికీ విద్యుత్ లైన్ ఏర్పాటు చేయలేదని ముంపు మండలాల ప్రజలు అంటే అంత నిర్లక్ష్యం దేనికని మండిపడ్డారు.

మరోపక్క పోలవరం ప్రాజెక్టు పేరుతో ప్రతి ఏటా వరదల్లో ముంచుతూ,నిర్వాసితులకు పునరావాసం,నష్టపరిహారం ఎప్పటికీ పూర్తి చేస్తారో ఎవరికి తెలియని గందరగోళం సృష్టించారని, కనీసం వరద సమీక్ష సమావేశాలు ఏర్పాటు



చేసైనా నిర్వాసితులకు వరద బాధితులకు ఎటువంటి నష్టం జరగకుండా వరదల్లో ఎలాంటి సహాయక చర్యలు తీసుకుంటారో తెలియజేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికే నిర్వాసితుల్లో ఈ ఏడాది వరదలు ఎక్కువగా వస్తాయని మూడు నెలలపాటు వరద గ్రామాల్ని వదిలి వెళ్ళదని అనే చర్చ తీవ్రంగా సాగుతుందని భయాందోళనలో ఉన్న నిర్వాసితులకు వరద బాధితులకు మనోధైర్యాన్ని కల్పించడం కోసం తక్షణమే జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో వరద సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి మనోధైర్యాన్ని కల్పించాలని ఆయన తెలియజేశారు...

# 1952 ట్రైబల్ పాలసీ ప్రకారం వెంటనే ఏజెన్సీ ఉద్యోగ నియామక చట్టం చేయాలి

### - మెగా డిఎస్సి లో ఏజెన్సీ పోస్టు మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సి తో భర్తీ చేయాలి - ఏపీ ఏఐఏఈఎఫ్

**పొలిటికల్ పవర్ అల్లూరి సీతారామరాజు జిల్లా జూన్,08:** చింతూరు ఐటిడిఏ వద్ద ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జెఎసి చింతూరు డివిజన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్షలలో 25వ రోజు తెలంగాణ రాష్ట్ర భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు పబ్లిక్ ప్రాసిక్యూటర్ కారం రాజారావు ప్రారంభించగా ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మడివి నెహ్రూ నేతృత్వంలో – రాష్ట్ర, ఏఎస్ఆర్ జిల్లా బాధ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కారం రాజారావు మాట్లాడుతూ... 1950 లో భారత రాజ్యాంగాన్ని అమలులోకి తీసుకున్న వెంటనే ఆదివాసి ప్రాంతాల పరిపాలన విధానం కోసం కేంద్రం 1952 లో నే ట్రైబల్ పాలసీని ప్రకటించడం జరిగింది. అందులో భాగంగా స్వయం పాలన స్వయం నిర్ణయ అధికారం కోసం స్థానిక ఉద్యోగాలు స్థానిక సంస్థల, రాజకీయ పదవులు స్థానిక ఆదివాసీలకే కేటాయించడం అనేది విధాన నిర్ణయం. అందులో భాగంగానే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసీలకే స్థానిక ఉద్యోగాలన్నీ కేటాయించడం జరుగుతూ వచ్చింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఉద్యోగాలు స్థానిక ఆదివాసులకు కేటాయించే విధానాన్ని రూపొందించే కృషిని హర్షిస్తున్నాం అన్నారు. ప్రభుత్వ హామీని వెంటనే ఏజెన్సీ ఉద్యోగాల నియామక చట్టం చేసి అమలు చేయాలని, మెగాడీఏసీలోని ఏజెన్సీ ఉద్యోగాలను మినహాయించి ప్రత్యేక ఏజెన్సీ డిఎస్సీతో భర్తీ చేయాలనే ఆంధ్రప్రదేశ్ ఆదివాసి సమాజ డిమాండ్ ని ఆంధ్రప్రదేశ్




రాష్ట్రం ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని కోరారు. ఈ దీక్షలను ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ తోడం దేశయ్య, ఏవిఎస్పి సీనియర్ నాయకులు ఊకే రాంప్రసాద్, జోడే నాగేశ్వర్రావు, కుంజా భీస్మారావు, పులి కన్నారావు, సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఆదివాసి ఎంప్లాయిస్ ఫెడరేషన్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కారం దారయ్య, ఏఎస్ఆర్ జిల్లా మహిళా ఉపాధ్యక్షులు సవలం శాంతి, జిల్లా కార్యదర్శి తోడం కోటేశ్వరరావు, మహిళా సెక్రెటరీ బాబు లక్ష్మి, సహాయ కోశాధికారి మడకం లక్ష్మణ్, మడవి సాయి, మడివి మీనాక్షి తదితరులు పాల్గొన్నారు

## తిరుపతికి వచ్చే భక్తులకు

# స్వాగతం పలుకుతున్న మద్యం షాపులు

**ఏరులై పారుతున్న మద్యం చోద్యం చూస్తున్న ఎక్సైజ్ అధికారులు కూటమి ప్రభుత్వం**






**పొలిటికల్ పవర్ పీఎన్ 9 టీవీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్ :!**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఫెయిల్యూర్ కి నిదర్శనం ఇది చూసి హృదయం కలత చెందుతుంది అలిపిరి మెట్ల వద్ద భక్తుల కళ్ల ముందే మద్యం సేవించి, ఖాళీ సీసాను మెట్లపై పడేస్తున్న దృశ్యాలు. కుటమీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మద్యం స్వేచ్ఛగా పారుతుంది. ప్రతి వీధి మలుపులో మద్యం దొరికే పరిస్థితి ఏర్పడింది. శ్రీవారి నగరంలోనే ఇలా అయితే రాష్ట్రం మిగతా ప్రాంతాల్లో పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించండి!భక్తుల విశ్వాసానికి తాకట్టు పడుతోందా ఈ ప్రభుత్వం?

తిరుపతి స్వచ్ఛంగా ఉండాలని కోరుకునే ప్రతి ఒక్కరు ఈ వీడియోని చూసి ఆలోచించాలి. మద్యం నియంత్రణలో విఫలమైన ప్రభుత్వం తక్షణమే జవాబుదారితనాన్ని తీసుకోవాలి!

భక్తులకు గౌరవం ఇవ్వాలి, మద్యం కలుషితం నుండి తిరుపతిని రక్షించాలి!



## డి.ఈ.ఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాలు ఏకమై ధర్నా



**పొలిటికల్ పవర్ కడప జిల్లా బ్యూరో ప్రతాపరెడ్డి :** కడప డి.ఈ.ఓ కార్యాలయం ఎదుట ఉపాధ్యాయ సంఘాలు ఏకమై ధర్నా నిర్వహించాయి. ముఖ్యంగా ఉపాధ్యాయులకు మాన్యువల్ కౌన్సెలింగ్ ద్వారా బదిలీలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ, ఆకస్మికంగా వెబ్ కౌన్సెలింగ్ ద్వారా నిర్వహిస్తామని ప్రకటించడంతో ఉపాధ్యాయులు అసంతృప్తికి గురై ఈ రోజు డి.ఈ.ఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ నాణ్యతలో రాజీ పడొద్దు: ఎమ్మెల్యే జారె



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,08:**
లబ్ధిదారులకు సురక్షితమైన ఇందిరమ్మ ఇళ్ళు నిర్మించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు.తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను దమ్మపేట మండలంలోని మొద్దులగూడెం గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే స్వయంగా సందర్శించి పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జరిగే పనులను గమనించిన ఆయన నాణ్యతగా వేగంగా పనులు కొనసాగించాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు ప్రతి ఇంటి నిర్మాణంలో నాణ్యత అత్యవసరమన్నారు.ప్రభుత్వ లక్ష్యం ప్రతి అర్హుడికి సురక్షితమైన నివాసం కల్పించడమని ఆ లక్ష్యం నెరవేరే క్రమంలో ఎటువంటి రాజీ పడకూడదని స్పష్టం చేశారు. అనంతరం అదే గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన తంగెళ్లమూడి పోలయ్య కుటుంబాన్ని పరామర్శించి పార్టీ పరంగా అండగా నిలబడతామన్నారు అదేవిధంగా గండుగులపల్లి డబుల్ బెడ్ రూమ్ కాలనీలో తాటి వారి వివాహ వేడుకలో పాల్గొని తాటి శ్రీను,కుమారి దంపతుల కుమారుడు నాగరాజు - రేవతి, నవ దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు...

## ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి ,ఎమ్మెల్సీ బొత్సా సత్యనారాయణ పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ సభ్యులు వద్దిరాజు



**జూన్ 8 ఆదివారం,పొలిటికల్ పవర్ & భారత్ టీవీ. ఆంధ్రప్రదేశ్ తెలంగాణ స్టేట్ బ్యూరో డాక్టర్ ఎం యస్ చిన్ని :** హైదరాబాద్:బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మాజీ మంత్రి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ప్రముఖ నాయకులు, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణను పరామర్శించారు.ఇటీవల అస్వస్థతకు గురైన సత్యనారాయణను ఎంపీ రవిచంద్ర మరియు సన్నిహితులు పోత సుధీర్ కుమార్,చందు జనార్ధన్ రాష్ట్ర కాపు జేఏసీ అధ్యక్షులు,జెన్నాయికోడే జగన్మోహన్ తదితరులు శనివారం రాత్రి హైదరాబాద్ ల్యాంకో హిల్స్ లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించి త్వరగా కోలుకోవాలని కోరారు.

## కంఠమహేశ్వర స్వామి కళ్యాణంలో ఎమ్మెల్యే జారె



**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్,08:**
అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నపురెడ్డిపల్లి మండలం పెంట్లం గ్రామంలో శ్రీ సూరమాంబ సమేత కంఠమహేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణోత్సవానికి మంగళహారతి ఇచ్చారు.కళ్యాణ వేడుకలు ప్రశాంతంగా కొనసాగేందుకు ఆలయ కమిటీ చేసిన ఏర్పాట్లను ఎమ్మెల్యే అభినందించారు.దేవాలయ పరిసరాల్లో శుభ్రత నీటి సదుపాయం కోసం నిధులు కేటాయించేందుకు హామీ ఇచ్చారు.ఆలయ అభివృద్ధి కోసం అవసరమైన మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలిపారు.అనంతరం వెంకటాపురం గ్రామంలో తాటి వారి వివాహ వేడుకలలో పాల్గొని సూర్యం వెంకటలక్ష్మీ దంపతుల కుమారుడు రాణాప్రతాప్ శ్రీ శరణ్య నూతన దంపతులను ఆశీర్వదించారు...

# ఓపెన్ స్కూల్ ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ స్కూల్ అభ్యాసకుల ఉత్తమ ప్రతిభ

**పొలిటికల్ పవర్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బ్యూరో జూన్:08**

తెలంగాణ ఓపెన్ స్కూల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఓపెన్ టెన్త్, ఓపెన్ ఇంటర్ తాజా పరీక్షా ఫలితాలలో స్టార్ చిల్డ్రన్ హై స్కూల్ స్టడీ సెంటర్ తన శిక్షణా నాణ్యత ను మరోసారి నిరూపించుకుంది. పరీక్షకు హాజరైన విద్యార్థులలో ఎక్కువమంది అత్యుత్తమ మార్కులు సాధించినట్లు ఏఐ కోఆర్డినేటర్ జి.భాస్కర్ రావు ఆదివారం నాడు ఒక ప్రకటనలో తెలియజేసినారు. చదువుకు వయసుకు సంబంధం లేదని, చదువు మధ్యలో మానేసిన వారికి ఓపెన్ స్కూల్ విద్యా విధానం అత్యుత్తమ వేదిక అని పేర్కొన్నారు. తమ సెంటర్ నుండి పరీక్ష వ్రాసి సబ్జెక్టుల వారిగా అత్యుత్తమ మార్కులు సాధించిన వారి వివరాలను తెలియజేస్తూ ఇంటర్ ఇంగ్లీష్ లో ఎర్రబోయిన నేహా శ్రీ 87, తెలుగులో కొమరం నాగమణి 88, పొలిటికల్ సైన్స్ లో కొర్ర హరిబాబు, కాల్వ అక్షయ్ 94 , అర్థశాస్త్రంలో పెర్సాని సాయి హర్షిణి, ఊడుగుల మహేంద్ర 85, కామర్స్ లో షేక్ హైమత్ 83, హిస్టరీ లో చల్లగొండ్ల నాగమణి 71 మార్కులు సాధించినట్లు, పదవ తరగతి ఇంగ్లీషులో షేక్ అమ్రిన్ నేహ 72, తెలుగులో పంపన కళ్యాణి 72, గృహ విజ్ఞాన శాస్త్రం లో బానోతు రమాదేవి 83, ఇండియన్ కల్చర్ అండ్ హెరిటేజ్ లో పల్లపు అశోక్ 80, సాంఘిక శాస్త్రంలో భానోత్ రమాదేవి 71 మార్కులు సాధించినట్లు పేర్కొన్నారు. ఇంతటి ఘనవిజయానికి కారకులైన అభ్యాసకులను, అధ్యాపకులను అభినందించారు.



# దళితబిడ్డకు దక్కిన ప్రాధాన్యం

- ఎమ్మెల్యే వివేక్ కు తెలంగాణమంత్రి వర్గంలో స్థానం
- హర్షం వ్యక్తం చేసిన మాల మహానాడు నియోజకవర్గ కన్వీనర్ అల్లాడి వెంకట రామారావు

**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 08 :**

ఈరోజు తెలంగాణ మంత్రి వర్గ విస్తరణలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మరియు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళిత బిడ్డ అయినటువంటి వివేక్ కు మంత్రి పదవిలో స్థానం కల్పించినందుకు అశ్వరావుపేట నియోజకవర్గం మాల మహానాడు కన్వీనర్ అల్లాడి వెంకట రామారావు మరియు కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా మాల ముద్దుబిడ్డ ఎమ్మెల్యే వివేక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. మాలలు అన్ని వర్గాల్లో ముందుండాలని తమ వర్గ అభివృద్ధికై అవకాశాలు కల్పిస్తున్నటువంటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అల్లాడి వెంకట రామారావు తో పాటు ఈ కార్యక్రమంలో మండల నాయకులు గుమ్మల్ల గోపి, జక్కుల జగదీష్ అల్లాడి నాగరాజు రాము మురళి జక్కం నాగరాజు బోడా రాంబాబు వనపర్తి మంగరాజు తదితరులు పాల్గొన్నారు.



# అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరం ఎమ్మెల్యే జారె

**పొలిటికల్ పవర్ న్యూస్ అశ్వరావుపేట మండల రిపోర్టర్ షేక్ మునీర్ భాష జూన్ 08**

ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అశ్వారావుపేట మండలం రెడ్డిగూడెం గ్రామంలో ప్రభుత్వ చౌకధరల దుకాణాన్ని సందర్శించారు ప్రభుత్వం రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని మూడు నెలల వరకు ప్రజలకు సరిపడేలా సన్నబియ్యాన్ని ముందుగా పంపిణీ చేస్తున్న సందర్భంగా ఈ తనిఖీ నిర్వహించారు ఈ తనిఖీ సమయంలో నిత్యావసర సరుకులు లబ్ధిదారులకు సక్రమంగా అందుతున్నాయా లేదా అనే విషయాన్ని సమీక్షించి డీలర్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు ప్రజలు ఇబ్బంది పడకుండా నాణ్యత గల బియ్యం సరైన బరువుతో అందజేయాలని ఆదేశించారు ప్రతి కుటుంబానికి రేషన్ సకాలంలో అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ప్రజల కోసం తీసుకొచ్చిన సంక్షేమ పథకాలు అందరికీ చేరేలా మనమంతా కృషి చేయాలన్నారు అన్ని వర్గాల అభివృద్ధి కోసం పని చేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సహకారం అవసరమన్నారు ఎక్కడైనా లోపాలుంటే అధికారులు వెంటనే స్పందించాలని సూచించారు





# అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మంత్రి పదవి ఇవ్వడంపై మోర్తాడ్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో సంబరాలు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08:**

రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రివర్యులు ఆధ్వర్యంలో కొత్త మంత్రివర్గం ప్రమాణ స్వీకార చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ వివేక్ వెంకటస్వామి వాకిటి శ్రీహరి కు హార్థిక శుభాకాంక్షలు తెలుపుచూ కోరుట్ల పట్టణంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి బానిసంచాలు కాల్చి స్వీట్ల పంపిణీ చేస్తూ సంబరాలు నిర్వహించనైనది ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ కౌన్సిలర్ మోర్తాడు లక్ష్మీనారాయణ సంఘ అధ్యక్షులు శనిగరాపు రాజేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు ఎర్ర శంకర్ చిట్యాల లచ్చయ్య చిట్యాల కిరణ్ కట్ట మహేందర్ చిట్యాల హరీష్ మోర్తాడ్ రాజశేఖర్ చిట్యాల రాజు ఎమ్మార్పీఎస్ నాయకులు మాదిగ సంఘ సభ్యులు పాల్గొన్నారు



# పండగలా భూమి పూజలు నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08:**

జగిత్యాల జిల్లా కోరుట్ల మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల పథకం లబ్ధిదారులు వాళ్ళ బంధువులు, మిత్రులు ఆత్మ బంధువులు అయినా కాంగ్రెస్ నాయకులను ఆహ్వానించి వాళ్ళ సమక్షంలో భూమి పూజలు నిర్వహించు కోవడం జరిగింది..ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ మా లాంటి పేద వాళ్ళ సొంతింటి కలను నిజం చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, సబ్బండ వర్గాల సంక్షేమం కోసం కృషి చేస్తూ, సంపూర్ణ తెలంగాణ నిర్మాణం కోసం కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి

రేవంత్ రెడ్డి మంత్రి వర్గం, జిల్లా ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డీ, కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ ఇంచార్జీ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణా రావు, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మెన్ సత్యం రావు కి గ్రామ ఇందిరమ్మ కమిటీకి, గ్రామ కాంగ్రెస్ నాయకులకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలిపారు.. పలువురు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ ఇందిరమ్మ రాజ్యంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, ప్రజా సంక్షేమం, కోరుట్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం కృషి చేస్తున్న జువ్వాడి సోదరులకు ధన్యవాదములు తెలిపారు.. కోరుట్ల నియోజకవర్గంలో జువ్వాడి సోదరులు చేస్తున్న అభివృద్ధి తద్వారా ప్రజల్లో వారికి పెరుగుతున్న మద్దతు చూసి ఓర్వలేక, కొందరు పని గట్టుకుని విషం చిమ్ముతున్నారని ఇది సబబు కాదని, ప్రజానీకానికి అన్ని స్పష్టంగా అర్థం అవుతున్నాయి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి బర్కం నర్సయ్య, గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు చిట్టీ బాబు, ఆలయ కమిటీ ఛైర్మెన్ కటుకం రాజేష్ నేత, ఇందిరమ్మ కమిటి సభ్యులు మాజీ ఉప సర్పంచ్ విట్టల రవీందర్ రెడ్డి,ద్యాగ గంగాధర్, ముహమ్మద్ నబి, బలుసు నారాయణ, వన్నెల రాజ్ కుమార్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రసత్ పాషా,కాంగ్రెస్ బూత్ ఎన్రోలర్ పిట్టల రమేష్,బర్కం రాజేందర్,బలుసు రాజి రెడ్డీ, యూత్ కాంగ్రెస్ నాయకులు ముహమ్మద్ నసీర్, బండ్ల రమేష్ కాంగ్రెస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...



# ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారం చేస్తే కఠిన చర్యలు

## మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08:**

ప్రభుత్వ ఆదాయానికి నష్టపరిచే విధంగా ట్రేడ్ లైసెన్స్ లేకుండా వ్యాపారాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కోరుట్ల మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ హెచ్చరించారు. మున్సిపాలిటీ 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా ఇళ్లలో వ్యాపారాలు చేసుకుంటున్న సంస్థలను గుర్తించి వారికి నోటీసులను జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ మున్సిపాలిటీ అనుమతి తీసుకోకుండా ఇళ్లలోనే వ్యాపార సంస్థలను ఏర్పాటు చేసుకొని వ్యాపారాలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, అలాంటి సంస్థలను గుర్తించడం జరిగిందని, వారి ఇళ్లను కమర్షియల్ మార్చడం జరుగుతుందన్నారు. పూర్తిస్థాయిలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ ని నిషేధించి పట్టణాన్ని పర్యావరణ సంరక్షణగా తీర్చి దిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆయన కోరారు. సానిటరీ ఇన్ స్పెక్టర్ రాజేందర్ ప్రసాద్, అశోక్ తో పాటు సిబ్బంది పాల్గొన్నారు.



# నెల్లూరు రాజకీయ చరిత్రకు స్మరణీయ ఘట్టం

**-ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ**

**పొలిటికల్ పవర్ పిఎన్9 టీవీ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ బ్యూరో పసుపులేటి ఉమాశంకర్ :**

రాష్ట్ర రాజకీయాల్లో గణనీయమైన స్థానాన్ని సంపాదించుకున్న దివంగత నేత ఆనం వెంకటరెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ జూన్ 8న నెల్లూరు రామలింగాపురంలోని ఆనం సెంటర్లో అత్యంత ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో పురపాలక శాఖ మంత్రి డా. పొంగూరు నారాయణ, పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆనం జీవిత విశేషాలను వివరించే పుస్తకాన్ని మంత్రి నారాయణ గారు ఆవిష్కరించి, మొదటి ప్రతిని ఎంపీ వేమిరెడ్డి కి అందజేశారు. ఆనం మనుమరాలు కైవల్యా రెడ్డి ఈ సందర్భంగా తన భావోద్వేగ ప్రసంగంతో ప్రతి ఒక్కరినీ అలరించారు. ఆత్మకూరు నియోజకవర్గానికి చెందిన 6 పోలీస్ స్టేషన్లకు వాహనాలను ఆనం కుటుంబం ఆధ్వర్యంలో అందజేయడం విశేషం. వీటిని మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి పర్యవేక్షణలో, పలువురు దాతల సహకారంతో సేకరించారు. జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ కు వాహనాల తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని ప్రముఖ ప్రజా ప్రతినిధులు, నేతలు పాల్గొన్నారు. ముఖ్యంగా: కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, దగుమాటి కృష్ణారెడ్డి, కాకర్ల సురేష్, పాశం సునీల్, ఇంటూరి నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ, ఆర్టీసీ చైర్మన్ సురేష్ రెడ్డి, ఎన్ డి సి సి బి చైర్మన్ ధనంజయ రెడ్డి, టి డి సి ఓ చైర్మన్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు




**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08:**

కోరుట్ల మండలంలోని పైడుమడుగు జోగిని పెల్లి చిన్న మెట్టుపల్లి గ్రామాలలో ఈరోజు ఇందిరమ్మ లబ్ధిదారులు గృహ నిర్మాణ ప్రారంభ కార్యక్రమంలో భాగంగా భూమి పూజ నిర్వహించగ ఈ కార్యక్రమనికి రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వడి కృష్ణారావు లబ్ధిదారుల ఆహ్వానం మేరకు పూజా కార్యక్రమంలో స్థానిక ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసిపాల్గొన్నారు జువ్వా డి కృష్ణారావు వెంట కోరుట్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరుమాండ్ల సత్యనారాయణ నియోజకవర్గ యువజన కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడుఏలేటి మహిపాల్ రెడ్డి అసిరెడ్డి రాజేష%శీ% కేడీసీసీబీ మాజీ డైరెక్టర్ ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు జనార్ధన్ గంగాధర్ హరీష్ కాంగ్రెస్ పార్టీ వివిధ హెూదా లనాయకులు కార్యకర్తలు లబ్ధిదారులుతదితరులు పాల్గొన్నారు

# యువత స్వయం ఉపాధితో ఎదగాలి

**- మెడికల్ షాప్ ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మేఘా రెడ్డి**

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**

యువత స్వయం ఉపాధితో ఎదగాలని వనపర్తి ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి అన్నారు. పెద్దమందడి మండలం వెల్టూర్ గ్రామంలో ఆదివారం నూతన శ్రీ రామలింగేశ్వర మెడికల్ షాప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి వైపు దృష్టి సారించాలని పేర్కొన్నారు. యువత స్వయం ఉపాధి పై దృష్టి సారించి,వారికి నచ్చిన రంగాన్ని ఎంచుకొని ఆర్థికంగా రాణించాలని సూచించారు. మెడికల్ షాప్ యజమాని రాజశేఖర్ కు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేశారు.నిరుద్యోగులను దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఉద్యోగ క్యాలెండర్ ప్రకటించి 53 వేలకు పైగా ఉద్యోగ నోటిఫికేషన్లు ప్రకటించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, బాలచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ మల్లికార్జున్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రేమ్ సాగర్, మాజీ అధ్యక్షులు బాబు రెడ్డి, ఉదయ్ సాగర్, ధర్మేందర్, సురేష్ సాగర్, శ్రీరామ్, దామోదర్,నరేష్, యాదయ్య, వెంకటేష్, రాము బాలరాజు, చరణ్, సతీష్, వడ్డే శేఖర్, మిల్లర్ రాజు, రవీందర్, ఐ అంజనేయులు, సి వెంకటయ్య, వివేక్, రామచంద్రయ్య, గుండెల ఆంజనేయులు, ఎండి లాల్, చందు రెడ్డి, డీలర్ శ్రీనివాసులు, కుమ్మరి కొండన్న, కావలి వెంకటయ్య, శివ సాగర్, విక్రమ్ రెడ్డి, ముదిగట్ల రామచంద్రయ్య గౌడ్, లింగమూర్తి, శివానందశ్యామ్ సుందర్, సాకా కృష్ణయ్య, యదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, మెడికల్ షాప్ యజమాని కుటుంబ సభ్యులు, పాల్గొన్నారు.



## ప్రతిభకు పట్టం కడుతూ యువతకు
# ప్రేరణ అందిస్తున్న కోరుట్ల పట్టణ జనసేన పార్టీ

**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08:**
కోరుట్ల పట్టణంలోని వంశీ డ్యాన్స్ అకాడమీ ప్రథమ సంవత్సర విజయోత్సవ వేడుకను పట్టణంలోని వాసవి కళ్యాణ మండపంలో కోలాహలంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కోరుట్ల పట్టణ సీఐ సురేష్ కుమార్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ పిల్లల్లో మంచి ఉత్తేజం, చైతన్యం నింపే దిశగా ఈ డాన్స్ అకాడమీని నెలకొల్పారు అని ఈ పోటీ ప్రపంచంలో నేటి యువత అన్ని రంగాల్లో ముందు ఉండాలని అబ్దుల్ కలాం స్ఫూర్తితో దేశ భవిష్యత్ నిర్మాణంలో తమ వంతు కృషి చేయాలని సందేశన్ని తెలిపారు, అలాగే రిటైర్డ్ ఆర్మీ సంధ్య కిషోర్ మాట్లాడుతూ నేడు పిల్లలు మొబైల్ ఫోన్ల వాడకంలో చూపిస్తున్న శ్రద్ధ వారి భవిష్యత్ ప్రణాళికల పైన చూపట్లేదు అని పిల్లలు సరైన దారిలో ప్రేరణ పొందాలని దేశ సేవలో కూడా పాలు పంచుకోవాలని దిశ నిర్దేశం చేశారు. తరువాత హిందువాహిని జిల్లా అధ్యక్షులు అధ్యాపకులు గట్ల ప్రకాష్ పిల్లల్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఈ డాన్స్ అకాడమీ ఎంతో మంచి డాన్సర్లను తయారు చేయాలని వారు చాల గొప్ప గొప్ప వేదికల పైన ప్రదర్శనలు ఇచ్చి కోరుట్ల పట్టణ పేరు ప్రఖ్యాతలను వారి డాన్స్ మాస్టర్ పేరుని నలు దిశల తెలిసేలా కష్ట పడాలని తెలిపారు, అలాంటి ప్రతిభనే వారి యొక్క విద్య రంగంలో కూడా చూపించి అందరికి ఆదర్శప్రాయంగా ఉండాలని శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు సనాతన ధర్మ పరిరక్షణ హిందూ ఐక్యవేదిక తెలంగాణ కన్వీనర్ అయిన వోడ్నాల రామారావు మాట్లాడుతూ డాన్స్ మాస్టర్ వంశీ గత సంవత్సరం ఒక చిన్న ప్రమాదంలో తన కాళ్లకు ఫ్రాక్చర్ అయిన కూడ తనలోని తపనతో తన తల్లిదండ్రుల కళ్ళలో ఆనందం చూడాలని అతని కాలులో రాడ్ ఉన్న, ప్రమాదం జరిగిన ఆరు నెలలకే తిరిగి ఈ డాన్స్ అకాడమీ పెట్టి పిల్లలకు డాన్స్ నేర్పిస్తూ ఈరోజు కోరుట్లలో ఒక మంచి డాన్స్ మాస్టర్ గా గుర్తింపు పొందాడని కొనియాడారు, తనలాంటి ప్రతిభ ఉన్న యువకులకు జనసేన పార్టీ ఎల్లవేళలా అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ ఎస్. ఐ. శ్రీకాంత్, పట్టణ ప్రముఖులు, వివిధ శాఖల అధికారులు జనసైనికులు పాల్గొన్నారు.






# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా

- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే
- నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి.
- వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు.
- గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు.
- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం.
- త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ.
- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి






**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి నియోజకవర్గ పరిధిలోని ప్రతి జర్నలిస్టుకు తానే స్వయంగా బీమా చేయిస్తానని అందుకు సంబంధించిన చర్యలు చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి జర్నలిస్టులకు హామీ. ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు. నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లో పరిపాలన అందిస్తానన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాలను, సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో సామాన్య ప్రజలకు నిత్యావసరాలను సమాకుర్చడం, రైతులకు, వ్యాపారస్తులకు మౌలిక వసతులు, సాగు నీరు, విధ్యుత్ సౌకర్యలు కల్పించడం విఫలమైదన్నారు. నిర్లక్ష్యానికి, నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కాణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు. చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినా వనపర్తి జిల్లా, మండలాల ప్రెస్ క్లబ్ స్థలం, భవన నిర్మాణం, అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు. జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు. జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు. జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా వైద్య శిబిరం ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆదిత్య రెడ్డి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా కేంద్రం 28వ వార్డ్ వాణి డిగ్రీ కళాశాలలో వెంగళరావు కాలనీలో కోట్ల శిరీష రవి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య చికిత్స శిబిరం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఏఐపీసీ నేషనల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డిని సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా సోషల్ మీడియా కో-ఆర్డినేటర్ ఎం దేవన్న యాదవ్ అబ్దుల్లా అసెంబ్లీ కోఆర్డినేటర్ వినోద్ కుమార్ ధ్యార పోగు విజయ్ నాగార్జున చరణ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## మీడియాకు ఇంత స్వేచ్ఛను ఇచ్చినా వనపర్తి ఎమ్మెల్యే కు ధన్యవాదాలు

- నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి

**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
వనపర్తి నియోజకవర్గ ప్రింట్ & ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులతో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. అట్టి కార్యక్రమంలో నాజా జిల్లా అధ్యక్షులు మందడి చిరంజీవి జర్నలిస్టుల సమస్యలపై మాట్లాడడం జరిగింది.... మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లాలోని మొట్టమొదటి ప్రెస్ క్లబ్ గా పేరుగాంచిన పెబ్బేరు ప్రెస్ క్లబ్ నేడు శిథిలావస్థలో చూసి... నూతన ప్రెస్ క్లబ్ కు ఎమ్మెల్యే శ్రీకారం చుట్టడం మాకు ఎంతో సంతోషదాయకమని, పాత్రికేయులు అందరు కూడా ఈ రోజు చాలా స్వేచ్ఛగా బతుకుతున్నారంటే కేవలం మీరు వచ్చాకేనని మీకు తెలియజేస్తున్నాము. కొన్ని ప్రభుత్వాలు పాత్రికేయులను సంకెళ్లతో ముడి పడేయాలనుకుంటే ఒక నిరంకుసుడిపై తగిన బుద్ధి వార్త, వీడియో రూపంలో ప్రజల్లోకి తీసుకెళ్లి కొత్త ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే విధంగా మీడియా ప్రధాన పాత్ర పోషించిందని, మన ప్రజా పాలన ప్రభుత్వంలో ఇప్పటినుంచి కూడా మీడియాకు స్వేచ్ఛ ఉందని మేము భావిస్తున్నాము... జర్నలిస్టులను రాజకీయంగా ఇబ్బందికి గురి చేస్తే, ప్రభుత్వాన్ని కూల్చే వరకు మొండిపట్టు వదలకుండా సంకెళ్లు పడ్డ, వదలమని తెలియజేస్తున్నామని, మీడియాకు ఇంత స్వేచ్ఛను ఇచ్చినా వనపర్తి ఎమ్మెల్యే కు మరొక్కసారి ధన్యవాదాలు తెలపడం జరిగింది.



## భూమి పూజలో పాల్గొన్న జువ్వాడి కృష్ణారావు



**పొలిటికల్ పవర్,కతిరాజ్ శంకర్, కోరుట్ల నియోజకవర్గం ప్రతినిధి, జూన్ 08:**
కోరుట్ల పట్టణ అనుబంధ గ్రామమైన ఎకిన్ పూర్ లో ఈరోజు ఇందిరమ్మ లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలను ప్రారంభిస్తూ భూమి పూజ కార్యక్రమం నిర్వహించగా ప్రత్యేక ఆహ్వానితులుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు పాల్గొన్నారు జువ్వాడి కృష్ణారావు వెంట బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు పెరమాళ్ల సత్యనారాయణ బన్న రాజేష్ వెంకటి మ్యాదరి లక్ష్మణ్ జాగిలం భాస్కర్ వెంకటరెడ్డి ఎతిరాజం నర్సయ్య కట్కమ్ దివాకర్ తదితరులు ఉన్నారు

## జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయించి ఇందిరమ్మ ఇండ్లలో మంజూరు చేయాలి
- సీనియర్ జర్నలిస్టు సూరంపల్లి గోపాల్ చారి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో:**
వనపర్తి జిల్లా కేంద్రంలో జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పాల్గొన్నారు ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు సూరంపల్లి గోపాల్ చారి మాట్లాడుతూ... పెద్దమందడి మండలం జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు కేటాయించి ఇంద్రమ్మ ఇందులో మంజూరు చేయించి ఇంట్లో నిర్మాణం చేపట్టాలని వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డికి తెలియజేశారు. అదేవిధంగా పెద్దమందడి మండల కేంద్రంలో ప్రెస్ క్లబ్ కు స్థలం కేటాయించి భవనానికి నిర్మాణానికి నిధులు కేటాయించి నిర్మాణం చేపట్టాలని అన్నారు అదేవిధంగా జర్నలిస్టు పిల్లలకు ఉచిత చదువుతోపాటు ఉచిత వైద్యం సదుపాయం కల్పించాలని వారు కోరారు. జర్నలిస్టులకు ప్రభుత్వం నుండి రాయితీ ప్రకటించి జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని వారు అన్నారు.

## సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతూ మాట్లాడుతుండగా పేలిన ఫోను యువకుడు మృతి



**పొలిటికల్ పవర్ & పిఎన్ 9టీవీ మేడ్చల్ జిల్లా బ్యూరో:** తెలంగాణ రాష్ట్రం మేడ్చల్ జిల్లా జగద్గిరిగుట్ట పిఎస్ పరిధిలోని రింగ్ బస్తీలో విషాదం చోటుచేసుకుంది సాయి (27) అనే యువకుడు ఇంట్లో ఫోన్ చార్జింగ్ పెట్టి మాట్లాడుతుండగా ఒక్కసారిగా ఫోన్ పేలిపోయి తీవ్ర గాయాలయి ఆ యువకుడు అక్కడికక్కడే మరణించాడు అక్కడే షార్ట్ సర్క్యూట్ జరగగా గది అంతా పొగ మంటలతో అతని శరీరం అంత కాలిపోయి మృతి చెందాడు సంఘటన జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడం మరియు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు ఇలాంటి ఉదంతాలు నిరంతరం ఎక్కడో చోట జరుగుతూనే ఉంటాయి అయినా కూడా ప్రజలు వారికి అవగాహన లేకుండా చేస్తూ ఉంటారు ఇలాంటి పనులు దానివల్ల వారి జీవితాన్ని కోల్పోతూ ఉంటారు నిర్లక్ష్యం వల్ల ఒక నిండు ప్రాణం బలైపోయింది

## ఏటీఆర్ కన్వెన్షన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు జిల్లెల చిన్నారెడ్డి



**పొలిటికల్ పవర్ న్యూస్ వనపర్తి జిల్లా బ్యూరో :**
వనపర్తి జిల్లా కొత్తకోట కర్నూల్ రోడ్ ఏ టీ ఆర్ కన్వెన్షన్ ప్రారంభోత్సవం కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి పాల్గొన్నారు. చిన్నారెడ్డిని శాలువాతో సన్మానం చేసిన కన్వెన్షన్ హల్ నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.